ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా

శుక్రవారం, 08 మే 2026 పేజీలు 10:





### కొండగట్టు అంజన్న ఉత్సవాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఆహ్వానం

4 లో



2 లో

### కౌశిక్ రెడ్డి పై దాడి

## ఆటవిక చర్య

- రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి.
- కరీంనగర్లో బండి సంజయ్ ఉగ్రవాదాన్ని పోషిస్తున్నారు
- దాడిలో బండి సంజయ్ పాత్ర
- బిఆర్ఎస్

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి



# కర్రలు, రాళ్లతో కౌశిక్ రెడ్డి పై దాడి

6 లో



### అల్లీపూర్ లో బడిబాట కార్యక్రమం

3 లో





3 లో

### అంజన్న ఆలయంలో ఘనంగా తిరుమంజనం

### అంజన్న ఆలయానికి 'ఐఎస్వో' కీర్తి కిరీటం

4 లో





3 లో

తడిసిన ప్రతి ధాన్యపు

### గింజ కొనుగోలు చేస్తాం

-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

### విధుల్లో నిర్లక్ష్యం... కొదురుపాక హెచ్‌ఎమ్ సస్పెన్షన్



4 లో

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 08.05. 2026



## అల్ట్రాటెక్ సిమెంట్ కార్మిక సంఘ ఎన్నికల్లో మల్క రామస్వామి ప్యానెల్ ఘన విజయం

పాలకుర్తి మే-07(విజన్ ఆంధ్ర)

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీలో పర్మినెంట్ కార్మికుల సంఘ ఎన్నికలు గురువారం ఉత్కంఠభరితంగా జరిగాయి. కార్మికుల్లో ఆసక్తి రేకెత్తించిన ఈ ఎన్నికల్లో మల్క రామస్వామి ప్యానెల్ ఘన విజయం సాధించింది.సంఘ అధ్యక్ష పదవికి మల్క రామస్వామి విజయం సాధించగా, ప్రధాన కార్యదర్శి పదవికి రమేష్ ప్రసాద్ మౌర్య గెలుపొందారు. ఎన్నికల బరిలో బయ్యపు మనోహర్ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి, మల్క రామస్వామి ప్యానెల్ అభ్యర్థులు నిలిచి హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు.అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీలో మొత్తం 307 మంది పర్మినెంట్ కార్మికులు ఉండగా, ఉదయం 5 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. అనంతరం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో అధ్యక్ష అభ్యర్థి మల్క రామస్వామికి 166 ఓట్లు లభించగా, ప్రధాన కార్యదర్శి అభ్యర్థి రమేష్ ప్రసాద్ మౌర్యకు 173 ఓట్లు వచ్చాయి.విజయం అనంతరం మల్క రామస్వామి మాట్లాడుతూ, అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీలో పర్మినెంట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. ఈ విజయం తనది కాదని, కార్మికులందరిదని ఆయన పేర్కొన్నారు.కార్మికులు, మద్దతుదారులు విజేతలను అభినందిస్తూ బసంత్‌నగర్‌లో సంబరాలు నిర్వహించారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**- పౌర సరఫరాల కమిషనర్ ఆదేశం**



కొడిమ్యాల, మే07(విజన్ ఆంధ్ర)

హైదరాబాద్‌కు చెందిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ జగిత్యాల జిల్లాలో పర్యటించారు. 2025-26 యాసంగి (రబీ) సీజన్‌కు సంబంధించి జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు మరియు రైస్ మిల్లులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రాల పరిశీలన: జిల్లాలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కమిషనర్, రైతులతో నేరుగా మాట్లాడారు. ధాన్యం సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తూకంలో తేడాలు లేకుండా చూడాలని మరియు రైతులకు కనీస మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మిల్ ట్యాగింగ్‌పై ఆదేశాలు: ధాన్యం సేకరణ ప్రక్ర ియలో జాప్యం జరగకుండా ఉండేందుకు మిల్ ట్యాగింగ్ (వీఙశ్రీశ్రీ ఝస్త్రస్త్రఱఅస్త్ర) ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌక ర్యాలను పర్యవేక్షించాలని సూచించారు.రైస్ మిల్లుల తనిఖీ: జిల్లాలోని పలు రైస్ మిల్లులను సందర్శించి, అక్కడ ధాన్యం నిల్వ సామర్థ్యం మరియు మిల్లింగ్ ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా 'కస్టమ్ మిల్లింగ్ రైస్' (జవీ=) అప్పగించాలని మిల్లర్లకు సూచించారు.అధికారులకు సూచనలు: జిల్లా యంత్రాంగం మరియు పౌర సరఫరాల అధికారులు సమన్వయంతో పనిచేసి, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా తేమ శాతం విషయంలో రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్, పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారులు మరియు ఇతర సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి పై దాడి ఆటవిక చర్య

**- రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి.**
**- కరీంనగర్లో బండి సంజయ్ ఉగ్రవాదాన్ని పోషిస్తున్నారు**
**- కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడిలో బండి సంజయ్ ని ఏ వన్ ముద్దాయిగా విచారించాలి**
**- బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి**



జగిత్యాల లోని

బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అసందర్భంగా కే. టీ. ర్. పై విమర్శించడం సరికాదు.బండి సంజయ్ ఎప్పుడూ కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించింది లేదు.. వారిద్దరి మధ్య ఉన్నా అంతర్గత ఒప్పందం ఏమిటో అర్థం కావడం లేదు.బహుశా కాందిశీకుల భూముల పై ఉన్న ఒప్పందం ఏమో.., ఉన్నది మాట్లాడితే బండి సంజయ్ కి ఉలుకు ఎందుకు.. ఆయన మాట్లాడిన తీరును మానవత్వం ఉన్న ఎవ్వరు సమర్థించారు.. అందుకేజిల్లా నాయకులు ఖండించారు...అదేవిధంగా కౌశిక్ రెడ్డి కూడా కరీంనగర్ లోని మీూా గంగుల కమలకర్ కార్యాలయం లో ఖండించారు.. బండి సంజయ్ క్యాంప్ కార్యాలయం సమీపంలో జరిగిన గన్ కల్చర్ చూస్తే అసలు రాష్ట్రం లో శాంతి భద్రతా లు ఉన్నాయా..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోంశాఖ బాధ్యతలు చూస్తున్నారు.. బండి సంజయ్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఇద్దరు కమ్ముకు అయి మీూా కౌశిక్ రెడ్డి పై దాడి కుట్ర లో భాగస్వాములు.. రాష్ట్రం లో అటవికపాలన కొనసాగుతుంది..ప్రజాజీవితం లో పాత్రికేయుల సమావేశం లో మాట్లాడినవి మీకు నచ్చనిపక్షం లో మీరు చట్టపరం అయినా చర్యలు తీసువచ్చు.. ఇంకా ప్రతి 4విమర్శ చేయవచ్చు..కానీ ఇలా దాడికి చేయడం సరికాదు..అమిత్ షా గారు మేము ఉగ్రవాదాన్ని అంతం చేశాం అని అంటున్నారు.. మరి కరీంనగర్ లో జరుగుతున్న ఉగ్రచర్యలు మీకు కనపడడం లేదా..కరీంనగర్ లో బండి సంజయ్ ఉగ్రవాదాన్ని పోషిస్తున్నారు..మోడీ నేర్పిన నీతి పాటలు ఇవ్వేనా..బండి సంజయ్ పై ముద్దాయి గా భావించి చర్యలు తీసుకోవాలి.. రాష్ట్రం లో ఆటవిక పాలన సాగుతుంది..దాడులతో బి ఆర్ ఎస్ పార్టీ నీ అణిచే కుట్రలు చేస్తే అది సాధ్యం కాదు..దేశం లో కాంగ్రెస్ పార్టీ బి జె పి నీ వ్యతిరేకశీ కానీ ఇక్కడ రేవంత్, బండి సంజయ్ కుముక్కు అయ్యి బి ఆర్ ఎస్ ను అణిచివేయాలని చూస్తున్నారు..బండి సంజయ్ మంత్రి గా నువ్వు రాజ్యాంగ బద్ధం గా నడుచుకుంట అని ప్రమాణం చేశావు.. బాధ్యత గల మంత్రి గా ఉంటూ హింస ను ప్రోత్సహించడం సరికాదు.. ఈ సమావేశంలో జెడ్పీ మాజీ చైర్పర్సన్ దావా వవసంత చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు పీఎం సోలార్ పథకంపై అవగాహన కల్పించిన ఏఈ విష్ణు తేజ



విజన్ ఆంధ్ర ముస్తాబాద్

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారం కార్యక్రమంలో భాగంగా గురువారం ముస్తాబాద్ రైతు వేదికలో రైతులకు పీఎం సోలార్ పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముస్తాబాద్ సర్పంచ్, వ్యవసాయ శాఖ అధికారులు హాజరై రైతులకు పథకం ప్రయోజనాలపై వివరించారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ ఏఈ విష్ణు తేజ రైతులకు పీఎం సోలార్ పథకం ద్వారా లభించే లాభాలు, దరఖాస్తు విధానం, సబ్సిడీ వివరాలు, వ్యవసాయ బోర్లకు సోలార్ వ్యవస్థల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు.వ్యవసాయానికి విద్యుత్ ఖర్చు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా సోలార్ వ్యవస్థలు ఎంతో ఉపయోగకరమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, గ్రామ ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అంజన్నను దర్శించుకున్న అదనపు ఎస్పీ

మల్యాల, మే 07 (విజన్ ఆంధ్ర):

జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్ గురువారం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు వేదోక్త ఆశీర్వచనం అందించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.దర్శనం అనంతరం, త్వరలో జరగనున్న పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఆలయ పరిసరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.



## ఘనంగా రైతువారం కార్యక్రమం




మల్యాల, మే 07
(విజన్ ఆంధ్ర):

మల్యాల మండల పరిధిలోని మానాల గ్రామంలో గురువారం విద్యుత్ మరియు వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో 'రైతువారం' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రజాపాలనలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రైతుల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, పీఎం కుసుమ్ వంటి పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే పొలం బాట, విద్యుత్ ప్రజావాణి, ఉచిత ట్రాన్స్‌ఫార్మర్ల రవాణా, మరియు గృహ జ్యోతి పథకం ద్వారా చేకూరే ప్రయోజనాలను వివరించారు.వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పుల కోసం ప్రవేశపెట్టిన డ్రోన్ పరికరాలు, వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీలు, మరియు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా వంటి అంశాలపై రైతులకు ఉన్న సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ మరియు విద్యుత్ శాఖ అధికారులు, మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
ESTD : 1999





## అంజన్న ఆలయంలో ఘనంగా తిరుమంజనం

మల్యాల, మే 07 (విజన్ ఆంధ్ర):

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో గురువారం 'తిరుమంజనం' కార్యక్రమాన్ని అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ నెల 10, 11, 12 తేదీల్లో జరగనున్న పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ శుద్ధిలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా స్వామివారి మూలవిరాట్టును పవిత్ర వస్త్రంతో కప్పి ఉంచి, ఆలయ ప్రాంగణమంతటా శు ద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను శుద్ధి చేసి, వివిధ రకాల సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర "పరిమళ" జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. దీనివల్ల ఆలయ పరిసరాలన్నీ ఆధ్యాత్మిక పరిమళాలతో నిండిపోయాయి.శుద్ధి కార్యక్రమం పూర్తయిన తర్వాత మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి, స్వామివారికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలను సమర్పించారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. జయంతి ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.?ఈ వేడుకలో ఆలయ స్థానాచార్యులు కపిందర్, ఉప ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్, అభిలాష్, లక్ష్మణ్ ప్రసాద్, అరుణ్ కుమార్ మరియు ఇతర అర్చక బృందం పాల్గొన్నారు.

## రాజనగర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



రాయికల్, మే 7 (విజన్ ఆంధ్ర):

మండలంలోని రాజనగర్ గ్రామంలో పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ భారతపు రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవడం వల్ల సరైన గిట్టుబాటు ధర లభించడంతో పాటు మధ్యవర్తుల ఇబ్బందులు తప్పుతాయని అన్నారు.రైతులు కొనుగోలు కేంద్రం నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన వడ్లను తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రంలో తూకం, ధాన్యం తరలింపు, చెల్లింపుల విషయంలో పారదర్శకతతో వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ దీటి రాజారెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, కార్యదర్శి తిరుపతి, వార్డు సభ్యులు రవి, రాజు, చారి, జలపతి, నాయకులు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై సమీక్ష సమావేశం

**- పాల్గొన్న సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర , జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



జగిత్యాల మే 07
(విజన్ ఆంధ్ర జిల్లా బ్యూరో):

యాసంగి రబీ (2025-26) వరి ధాన్యం కొనుగోలు, నిల్వలు, రవాణా తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, బి. సత్య ప్రసాద్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ యాసంగి రబీ (2025-26) వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ముఖ్యంగా గన్నీ బ్యాగులు, హమాలీలు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తాగునీరు, విద్యుత్ సదుపాయాలు సమృద్ధిగా ఉండాలని పేర్కొన్నారు. ధాన్యం నిల్వలు మరియు రవాణా ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం జరగకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు అనంతరం మిల్లులకు తరలింపు ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పూర్తి స్థాయిలో అందేలా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని తెలిపారు.సంబంధిత అధికారుల నుండి జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు తెలిపిన వివరాలకు వాస్తవంగా క్షేత్రస్థాయి లో ఉన్న పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు ఇబ్బంది కలుగుతే సంబంధిత మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడ కూడా ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం కాకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అన్నారు.అధికారులు బాధ్యతాయుతంగా పని చేస్తూ కొనుగోళ్లు విజయవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. రైస్ మిల్లులకు కావలసిన సదుపాయాలు కల్పిస్తామని అలాగే రైస్ మిల్లర్లు తెలిపిన క్రమంగా రైస్ మిల్లలో అన్లోడ్ జరుగుతలేదని, కొన్ని లారీలు గంటల తరబడి మిల్లుల వద్ద వెయిట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తీవ్రంగా హెచ్చరించారు. ఎక్కడ కూడా ధాన్యం బస్తాలు కటింగ్ కానీ లారీలు ఆపడం కానీ జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత వారం కంటే ఇప్పటికి కొంత మెరుగైన పరిస్థితి ఉందని మరియు రానున్న అకాల వర్షాల దృష్టిలో ఉంచుకొని మిల్లర్లు అందరూ హమాలీలను పెంచుకొని వీలైనంతవరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని మరియు అధికారులకు సహకరిస్తూ వరి ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో రైతుల నుంచి వచ్చిన యాసంగి రబీ (2025-26) ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి, చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు.కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, రవాణా వాహనాలు, హమాలీలు అందుబాటులో ఉంచి కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించే సమయంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, జిల్లా సంబంధిత శాఖల అధికారులు, సివిల్ సప్లై, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల యజమానులు, ట్రాన్స్పోర్ట్ యజమానులు తదితరులు పాల్గొన్నారు

## తడిసిన ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తాం

**-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



జగిత్యాల మే 07 (విజన్ ఆంధ్ర జిల్లా బ్యూరో):

జగిత్యాల జిల్లాలో అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు అధైర్య పడవద్దని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులు, నిర్వాహకులు వర్షాలకు ధాన్యం కుప్పలు తడవకుండా టార్పాలిన్ కవర్లతో కప్పాలని, తడిచిన ధాన్యాన్ని తగినంత ఆరబెట్టాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు ఉన్నందున రైతులు చెట్ల వద్ద, కరెంట్ స్తంబాల వద్ద ఉండకూడదని మరియు ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా రైతులకు సూచించారు



## అల్లీపూర్ లో బడిబాట కార్యక్రమం

రాయికల్, మే 7(విజన్ ఆంధ్ర):

మండలంలోని అల్లీపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నందున ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని గ్రామ సర్పంచ్ ఎంబారీ గౌతమి పిలుపునిచ్చారు.మార్చి 2026లో నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల గ్రామ సర్పంచ్ ఎంబారీ గౌతమి, ఉప సర్పంచ్ వినయ్, ఏపీసీ చైర్పర్సన్ అంజలి, ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్ విద్యార్థులను అభినందించి సన్మానించారు.అనంతరం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి డీజే సౌండ్‌తో గ్రామంలోని వీధి వీధికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వ విద్య ప్రాముఖ్యతను గ్రామ ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్, వసంతరావు, రవికుమార్, రాతిలాల్ రాజశేఖర్, రాజన్న, జీవన్ రెడ్డి, శంకరయ్య, కృష్ణ ప్రసాద్‌తో పాటు విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి

కరీంనగర్(విజన్ ఆంధ్ర బ్యూరో) మే 07.

కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాశీను గురువారం అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.శ్రీనివాస్ రెడ్డి రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాశీ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఏ.వో సుధాకర్,తహసిల్దార్ నరేందర్,బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , ఎంఐఎం పార్టీ ప్రతినిది మహ్మద్ మజీద్ హుమైన్, సయ్యద్ ఇబ్రహీం,టిడిపి పార్టీ ప్రతినిది ఎర్రవెల్లి వినీత్ , సి పి యం పార్టీ ప్రతినిధి నరేష్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మల్లారెడ్డిపేటలోని హనుమాన్ కొలనులో పడి యువకుడి మృతి

### దర్శనానికి వచ్చి అనంతలోకాలకు..తీవ్ర విషాదం

గంబీరావుపేట,రాజన్న సిరిసిల్లా,మే 07(విజన్ ఆంధ్ర):

గంభీరావుపేట మండల పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. హనుమాన్ దర్శనం కోసం వచ్చిన ఓ యువ స్వామి ప్రమాదవశాత్తు ఆలయ కొలనులో మునిగి మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అచ్చాయపల్లి గ్రామానికి చెందిన నీరాడి వినయ్ (16), సిద్దిపేటలోని తన అమ్మమ్మ గారి ఇంట్లో ఉంటూ చదువుకుంటున్నాడు. ఇటీవల హనుమాన్ దీక్ష తీసుకున్న వినయ్, రాత్రి తన తోటి ఎనిమిది మంది స్వాములతో కలిసి మల్లారెడ్డిపేటలోని ప్రసిద్ధ హనుమాన్ ఆలయాన్ని సందర్శించేందుకు వచ్చాడు. ఆలయ ఆచారంలో భాగంగా ప్రాంగణంలోని కొలనులో స్నానం చేసేందుకు వినయ్ నీటిలోకి దిగాడు. అయితే, అతడికి ఈత రాకపోవడంతో ఒక్కసారిగా నీటిలో మునిగిపోయాడు. గమనించిన తోటి స్వాములు వెంటనే స్పందించి కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే వినయ్ నీట మునిగి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న గంభీరావుపేట పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని వెలికితీసి, శవపరీక్ష నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. భక్తి పారవశ్యంతో దర్శనానికి వచ్చిన యువకుడు ఇలా విగతజీవిగా మారడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి

## విధుల్లో నిర్లక్ష్యం... కొదురుపాక స్కూల్ హెచ్ఎమ్ సస్పెన్షన్

బోయినపల్లి,రాజన్న సిరిసిల్లా,మే 07, (విజన్ ఆంధ్ర):

బోయిన్‌పల్లి మండలం కొదురుపాక జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు బి. ఉషారాణిపై విద్యాశాఖ అధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం, ఆర్థిక అవకతవకలకు పాల్పడినట్లు విచారణలో నిర్ధారణ కావడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ మేరకు వరంగల్ ప్రాంతీయ పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ (=జీణ) కె. సత్యనారాయణ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. క్రమశిక్షణా చర్యల్లో భాగంగా ఉషారాణిని తక్షణమే సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ కాగా, విచారణ పూర్తయ్యే వరకు విద్యాశాఖ అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం సస్పెన్షన్ కాలంలో జీవన భృతి చెల్లించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా డీఈఓ నివేదిక ఆధారంగా ఉన్నతాధికారులు ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

## అంగన్వాడి కేంద్రంలో పోషకాహార పంపిణీ



రాయికల్,మే 7 (విజన్ ఆంధ్ర):

ఇటిక్యాల సెక్టార్ పరిధిలోని దావన్‌పల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో గ్రామ సర్పంచ్ మాలవత్ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి సెలవుల సందర్భంగా పోషకాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలు, మూడు నుంచి ఆరు సంవత్సరాల చిన్నారుల బరువులు, ఎత్తులు కొలిచి తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు.అనంతరం ఈ నెలకు సంబంధించిన 25 రోజుల సరుకులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇందులో బియ్యం, పప్పు, నూనె, గుడ్లు, పాలు, బాలామృతం, బాలామృతం ప్లస్, మురుకులు అందజేశారు. వేసవి తీవ్రత దృష్ట్యా పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వీలైనంత వరకు కొబ్బరి నీళ్లు, మంచినీరు వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సర్పంచ్ మాలవత్ ప్రసాద్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాణావత్ రవీ, గ్రామ కార్యదర్శి మహేష్, అంగన్వాడి టీచర్ రోజా, ఆయమ్మ అమృత, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతికి పుస్తెలు అందజేసిన మాధవి-వెంకటేశ్వరరావు దంపతులు



విజన్ ఆంధ్ర,ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం భూంపెల్లి పర్శరాములు-లక్ష్మి దంపతుల కుమార్తె భార్గవి వివాహం ఈ నెల 14-05-2026న జరగనున్న సందర్భంగా, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని పోతుగల్ ఉపసర్పంచ్ కోల కృష్ణగౌడ్ గూడెం గ్రామవాస్తవ్యులు చిట్నేని మాధవి-వెంకటేశ్వరరావు దంపతుల దృష్టికి తీసుకెళ్లారు.దీనికి స్పందించిన మాధవి-వెంకటేశ్వరరావు దంపతులు ఈరోజు పెళ్లికూతురు భార్గవికి పుస్తెలు అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గూడెం గ్రామ సర్పంచ్ తాటిపల్లి శంకర్, విద్యాసాగర్ రావు, అంజన్ రావు, పోతుగల్ ఉపసర్పంచ్ కోల కృష్ణగౌడ్, చిట్నేని శ్రీనివాసరావు, చీకోటి మహేష్, సంతోష్ రెడ్డి, అంజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాధవి-వెంకటేశ్వరరావు దంపతులకు ఉపసర్పంచ్ కోల కృష్ణగౌడ్‌తో పాటు పెళ్లికూతురు భార్గవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కొండగట్టు అంజన్న ఆలయానికి 'ఐఎస్వో' కీర్తి కిరీటం



మల్యాల, మే 07 (విజన్ ఆంధ్ర):

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం మరో మైలురాయిని అధిగమించింది. ఆలయ నిర్వహణలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తున్నందుకు గాను ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ ధ్రువీకరణ లభించింది.ఆలయ పరిపాలన, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పారిశుధ్యం, భద్రత మరియు రికార్డుల నిర్వహణ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఈ గుర్తింపునిచ్చారు. ముఖ్యంగా భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడం, ప్రసాదాల తయారీలో నాణ్యత, పర్యావరణ హితమైన చర్యలను ఐఎస్వో బృందం ప్రత్యేకంగా అభినందించింది.ఐఎస్వో ప్రతినిధులు రామలక్ష్మి, ఆలయ ఈఓ ఎస్. అంజనారెడ్డి కి ఈ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, సిబ్బంది కృషి వల్లే ఈ గౌరవం దక్కిందని, భవిష్యత్తులో భక్తులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## కొండగట్టు అంజన్న ఉత్సవాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఆహ్వానం




మల్యాల, మే 07 (విజన్ ఆంధ్ర):

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని ఆలయ అధికారులు ఆహ్వానించారు. గురువారం కరీంనగర్ పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆలయ ఈఓ ఎస్. అంజనారెడ్డి, మంత్రిని కలిసి ఉత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు.?ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ.. కొండగట్టు అంజన్న క్షేత్రంలో ఈ నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ వేడుకలకు హాజరై స్వామివారిని దర్శించుకోవాలని మంత్రిని కోరారు. ఇందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ గుండి హరిహర్నాథ్, ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి, ముఖ్య అర్చకులు లక్ష్మణ్ ప్రసాద్, సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక

శుక్రవారం, 08.05. 2026



## కొండగట్టులో 'పెద్ద జయంతి' ఉత్సవాలు ఆర్జిత సేవలు రద్దు

మల్యాల, మే 07 (విజన్ ఆంధ్ర):

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు శ్రీ స్వామి వారి పెద్ద జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయ అధికారులు కీలక ప్రకటన విడుదల చేశారు. మే 10 (ఆదివారం) నుండి మే 12 (మంగళవారం) వరకు. ఈ మూడు రోజుల పాటు వేలాది సంఖ్యలో దీక్షా స్వాములు తమ మాల విరమణ చేసి, స్వామి వారిని దర్శించుకోనున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, వారి సౌకర్యార్థం మే 10 నుండి మే 13 వరకు ఆలయంలో కేవలం కేశఖండన, మాల విరమణ మరియు ప్రత్యేక దర్శనం సేవలు మాత్రమే అందుబాటులో ఉంటాయి.జయంతి ఉత్సవాల కారణంగా మిగతా అన్ని రకాల ఆర్జిత సేవలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. తిరిగి మే 14వ తేదీ (బుధవారం) నుండి అన్ని ఆర్జిత సేవలు యథావిధిగా కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు

# ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**మోడీ సభకు భారీగా తరలిరండి**
**కందుల సంధ్యారాణి**

రామగుండం ప్రతినిధి: మే 7 (విజన్ ఆంధ్ర)

గోదావరిఖని అడ్డగుంటపల్లి శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు ఘన స్వాగతం పలికారు. మూడవసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా తెలంగాణకు వస్తున్న మోడీ రాక ప్రజలకు గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్‌లో తీసుకోబోయే కీలక నిర్ణయాల నేపథ్యంలో ఈ సభ ప్రాధాన్యత సంతరించుకుందని అన్నారు. పరేడ్ గ్రౌండ్లో జరగనున్న భారీ బహిరంగ సభకు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్తారని తెలిపారు. తెలంగాణ ప్రజలు సభను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు దిశగా ప్రధాని దిశానిర్దేశం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తం కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో, రాజకీయ ఉత్సాహంతో సాగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, సిలారపు కళ్యాణ్, మదరబోయిన రాకేష్, హనుమాన్ల వెంకటేష్, దామోదర అయ్యగారు, సూర్యదేవర జ్యోతి, పల్లె రాణి, శమంతకమణి, శైలజా, వినయ్, సాయి, బిన్న, బంటి, శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు

## సద్గురు శ్రీ సత్య సాయి బాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం

రామగిరి మే 6(విజన్ ఆంధ్ర )

సద్గురు శ్రీ సత్య సాయి బాబా మాతృమూర్తి శ్రీమతి ఈశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా రెండు నిరుపేద కుటుంబాలకు "అమృత కలశాలు" పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సత్యసాయి భజన మండలి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



# రామగుండం కార్పొరేషన్ వద్ద బిజెపి ముట్టడి

- 1రూపాయి దహన స్కీము పునరుద్ధరణ డిమాండ్
- 120 కుటుంబాల జీవనోపాధి సంక్షోభం
- 26 లక్షల బిల్లులు వెంటనే విడుదల చేయాలి
- కాసిపేట శివాజీ పేదల సమస్యలపై ఆగ్రహం
- సోమారపు లావణ్య జన మరణ ధ్రువీకరణ పత్రాలపై డిమాండ్

రామగుండం ప్రతినిధి: మే 7 (విజన్ ఆంధ్ర)

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద బిజెపి ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమం ఉత్కంఠభరితంగా సాగింది. మాజీ జిల్లా కార్యదర్శి జక్కుల నరహరి నేతృత్వంలో జరిగిన ఈ ఆందోళనలో ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసిపేట శివాజీ మాట్లాడుతూ, గతంలో ఒక్క రూపాయికే దహన సంస్కారాలు జరిగే స్కీము నిలిపివేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఆ స్కీము పునరుద్ధరించాలని డిమాండ్



చేశారు. ఈ వృత్తిపై ఆధారపడిన 120 కుటుంబాలు రోడ్డుపైన పడిన పరిస్థితిని వివరించి, గతంలో చేసిన పనులకు సంబంధించిన 26 లక్షల బిల్లులు విడుదల చేయాలని కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. వారం రోజుల్లో బిల్లులు చెల్లించకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి సోమారపు లావణ్య మాట్లాడుతూ, జన మరణ ధ్రువీకరణ పత్రాలను అధికారులు వెంటనే అందజేయాలని కోరారు. కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించి, ప్రజలకు మంచి పాలన అందించేందుకు కౌన్సిల్ తీర్మానం చేయాలని పాలక పక్షాన్ని కోరారు. ఈ ముట్టడిలో మాజీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు సహా అనేక మంది పాల్గొని బిజెపి ఆందోళనకు బలాన్ని చేకూర్చారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 08.05. 2026










- గంగుల క్యాంపు ఆఫీస్‌పై బీజేపీ శ్రేణుల దాడి
- కారు అద్దాలు ధ్వంసం.. పలువురు నేతల అరెస్ట్
- బండి సంజయ్ ఆఫీస్ పై బీఆర్ఎస్ నేతలు దాడికి యత్నం
- అప్రమత్తమైన పోలీసులు.. ఉద్రిక్తత మధ్య నేతల అడ్డగింత

**మొదటిపేజీ తరువాయి**

**కరీంనగర్(విజన్ ఆంధ్ర బ్యూరో) మే 07.**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కరీంనగర్ రాజకీయాల్లో తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. గురువారం కరీంనగర్లోని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కౌశిక్ రెడ్డి అక్కడ ఉన్నారనే సమాచారం మేరకు పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు అక్కడికి చేరుకుని నిరసన చేపట్టారు. ఆందోళన ఉద్రిక్తరూపం దాల్చడంతో కార్యాలయంపై దాడికి దిగిన కార్యకర్తలు కారు అద్దాలు, కుర్చీలు ధ్వంసం చేశారు. కేటీఆర్ డ్రగ్స్ పరీక్షకు రావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బండి సంజయ్ తంబాకులో డ్రగ్స్ తీసుకుంటున్నారని ఆరోపిస్తూ టెస్టుకు రావాలని సవాల్ విసిరారు. ఈ వ్యాఖ్యలతో ఆగ్రహించిన బీజేపీ శ్రేణులు గంగుల క్యాంపు ఆఫీస్ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుని పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఆందోళనలో పాల్గొన్న పలువురు బీజేపీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తీవ్రంగా స్పందించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. “కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి. లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది” అని ఆయన అన్నారు. అలాగే, బండి సంజయ్ విసిరిన డ్రగ్స్ పరీక్ష సవాల్‌కు సమాధానం చెప్పలేక బీఆర్ఎస్ నేతలు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని ఆరోపించారు. “కేంద్రమంత్రి బండి సంజయ్ గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. కరీంనగర్ జిల్లాలో ఉద్రిక్తతలు సృష్టించేలా వ్యాఖ్యలు చేయొద్దు” అని హెచ్చరించారు. ఈ ఘటనతో కరీంనగర్ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పోలీసులు అప్రమత్తమై క్యాంపు ఆఫీస్ పరిసరాల్లో భద్రతను పెంచారు.

**బండి సంజయ్ కార్యాలయంపై బీఆర్ఎస్ నేతల దాడి యత్నం**

కరీంనగర్ రాజకీయాల్లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మధ్య మాటల యుద్ధం జిల్లాలో రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. గంగుల కమలాకర్ క్యాంపు ఆఫీస్‌పై బీజేపీ కార్యకర్తల దాడి ఘటన మరువకముందే, గురువారం సాయంత్రం బండి సంజయ్ కార్యాలయంపై బీఆర్ఎస్ శ్రేణులు దాడికి యత్నించడం జిల్లాలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలపై బీజేపీ శ్రేణులు దాడి చేశారంటూ ఆగ్రహించిన బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బండి సంజయ్ కార్యాలయం వైపు ర్యాలీగా కదిలారు. “బీజేపీ దౌర్జన్యాలను సహించం”, “ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి” అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. కార్యాలయం వద్దకు చేరుకునే ప్రయత్నం చేయడంతో అక్కడ భారీగా మోహరించిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. కొంతసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు వెంటనే అప్రమత్తమై అదనపు బలగాలను రంగంలోకి దించారు. పరిస్థితి అదుపు తప్పకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి నేతలను వెనక్కు నెట్టారు. పలువురు కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ, గంగుల కమలాకర్ క్యాంపు ఆఫీస్‌పై బీజేపీ కార్యకర్తలు దాడి చేయడం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలు సహజమని, కానీ దాడులు, విధ్వంసాలు చేయడం సరికాదన్నారు. బీజేపీ నేతలు కావాలనే జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మరోవైపు బీజేపీ నేతలు మాత్రం బండి సంజయ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. బీజేపీ కార్యకర్తల ఆగ్రహం సహజమని పేర్కొంటూ, బీఆర్ఎస్ నేతలే ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. రెండు పార్టీల నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటుండటంతో కరీంనగర్‌లో రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కీలక ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు. బండి సంజయ్ కార్యాలయం, గంగుల కమలాకర్ క్యాంపు ఆఫీస్ పరిసరాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఈ పరిణామాలతో కరీంనగర్ జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కగా, రాష్ట్ర రాజకీయ వర్గాల్లో కూడా ఈ ఘటనలు చర్చనీయాంశంగా మారాయి.